www.PapaCambridge.com

UNIVERSITY OF CAMBRIDGE INTERNATIONAL EXAMINATIONS
General Certificate of Education Advanced Level

**TELUGU** **9690/04**

Paper 4 Texts **October/November 2011**

**2 hours 30 minutes**

Additional Materials: Answer Booklet/Paper

**READ THESE INSTRUCTIONS FIRST**

If you have been given an Answer Booklet, follow the instructions on the front cover of the Booklet.
Write your Centre number, candidate number and name on all the work you hand in.
Write in dark blue or black pen.
Do not use staples, paper clips, highlighters, glue or correction fluid.

Answer any **three** questions, each on a different text. You must choose **one** from Section 1, **one** from Section 2 and **one other**.
Write your answers in **Telugu** on the separate answer paper provided.
Dictionaries are **not** permitted.
You may **not** take set texts into the examination.
You should write between 500 and 600 words for each answer.
You are advised to divide your time equally between your answers.

At the end of the examination, fasten all your work securely together.
The number of marks is given in brackets [ ] at the end of each question or part question.

**ఈ సూచనలను ముందుగా చదవండి.**

మీకు సమాధాన పత్రం అందించబడితే దాని ముఖపత్రం మీది సూచనలను పాటించండి.

నిర్దేశించిన స్థలాలలో మీ సమాధాన పత్రాలన్నిటి మీద మీ పేరు, కేంద్రం సంఖ్య, అభ్యర్థి సంఖ్య రాసి నింపండి.

ముదురు నీలం లేదా నలుపు రంగు సిరా కలాలనే వాడండి.

స్టేపిల్సు, పేపరు క్లిప్పులు, హైలైటర్లు, గ్లూ లేదా చెరుపుడు ద్రవాలు వాడకండి.

**మొదటి విభాగంలో** ఒక ప్రశ్నను, **రెండవ విభాగంలో** ఒక ప్రశ్నను, **రెండు విభాగాల నుండి** మరొక ప్రశ్నను వేర్వేరు పాఠ్యాలకు చెందిన వాటిని ఎన్నుకొని, మొత్తం **మూడు** ప్రశ్నలకు సమాధానాలు రాయండి.

విడిగా అందించిన సమాధాన పత్రంలో మీ సమాధానాలను **తెలుగు**లో రాయండి.

పదకోశాలకు అనుమతి లేదు.

పాఠ్యగ్రంథాలను పరీక్ష గది లోకి తీసుకురా కూడదు.

మీరు రాసే ప్రతి సమాధానం 500 పదాలకు తగ్గకుండా, 600 పదాలకు మించకుండా ఉండాలి.

ఇచ్చిన కాల వ్యవధిని అన్ని ప్రశ్నలకు సమంగా విభజించుకొని సమాధానాలు రాయండి.

పరీక్ష రాయటం పూర్తి అయిన తర్వాత మీ సమాధాన పత్రాలను అన్నిటినీ ఒకటిగా గుదికూర్చి కట్టండి.

ప్రతి ప్రశ్నకు లేదా ప్రశ్నాంశానికి చివర [ ] కుండలీకరణం గుర్తుల్లో గుణాలు సూచించబడ్డాయి.

This document consists of **4** printed pages.

DC (SM/SW) 45608
© UCLES 2011

UNIVERSITY *of* CAMBRIDGE
International Examinations

**[Turn over**

www.PapaCambridge.com



విభాగం 1

1 **మొల్ల రామాయణము,** బాల కాండము:

చ. కదలకుమీ ధరాతలమ! కాశ్యపిఁ బట్టు ఫణీంద్ర! భూ విషా
స్పదులను బట్టు కూర్మమ! రసాతల భోగి ధులీ కులీశులన్
వదలక పట్టు ఘృష్టి! ధరణీ ఫణి కచ్ఛప పోత్రి వర్గమున్
బొదువుచుఁ బట్టుఁడీ కరులు! భూవరుఁ డీశుని చాప మెక్కిడున్.

కం. ఉర్వీ నందనకై రా
మోర్వీ పతి యెత్తు నిప్పు డుగ్రుని చాపం
బుర్విం బట్టుఁడు దిగ్గం
త్యుర్వీధర కిటి ఫణీంద్రు లూఁతగఁ గడిమిన్.

వ. అనుచు లక్ష్మణుండు దెలుపుచున్న సమయంబున

మ. ఇన వంశోద్భవుఁ డైన రాఘవుఁడు భూమీశాత్మజుల్ వేడ్కతోఁ
దను వీక్షింప, మునీశ్వరుండలరఁ, గోదండంబు చే నంది, చి
వ్వన మోపెట్టి, గుణంబు పట్టి, పటు బాహా శక్తితోఁ దీసినన్
దునిఁగెన్ జాపము భూరి ఘోషమున, వార్ధుల్ మ్రోయు చందంబునన్.

**(అ)** ప్రశ్న: ఈ పాఠ్యంలో భూమి, ఫణీంద్రుడు మొదలైనవారిని లక్ష్మణుడు హెచ్చరించినట్లుగా కవయిత్రి వర్ణించటంలోని ఔచిత్యాన్ని గురించి చర్చించండి. [25]

**లేదా**

**(ఆ)** ప్రశ్న: మీరు చదివిన పాఠ్యభాగం ఆధారంగా కవయిత్రి ప్రదర్శించిన కథన చాతుర్యాన్ని సమీక్షించండి. [25]

www.PapaCambridge.com

2 **నన్నయ,** ఆంధ్ర మహాభారతము, ఆదిపర్వము:

ఉ. హారి విచిత్ర హేమ కవచావృతుఁ డున్నత చాప చారు దీ
ర్ఘోరు భుజుండు భాస్వదసితోత్పల వర్ణుఁడు సేంద్ర చాప శం
పారుచి మేఘమో యనఁగఁ బాండవ మధ్యముఁ డొప్పి బద్ధ తూ
ణీరుఁడు రంగ మధ్యమున నిల్చె జనంబులు దన్నుఁ జూడఁగన్.

కం. నరు నింద్రాత్మజు నింద్రా
వరజ సఖున్ వీరుఁ బాండవ ప్రవరు ధను
ర్ధరుఁ జూచి చూపఱెల్లం
బరమాద్భుత చిత్తు లగుచుఁ బలికిరి తమలోన్.

తే. వీఁడె కృతహస్తుఁడఖిలాస్త్ర విద్యలందు
వీఁడె యగ్రగణ్యుఁడు ధర్మవిదులలోన
వీఁడె భరత వంశం బెల్ల వెలుఁగఁ గుంతి
కడుపు చల్లఁగాఁ బుట్టిన ఘనభుజుండు.

కం. అని పలుకు జనుల పలుకులు
విని గొంతి యనంత హర్ష విస్తారిత లో
చన యై నందను నృపనం
దన సంఘములోనఁ జూచి తద్దయుఁ బొంగెన్.

**(అ)** ప్రశ్న: ఈ పాఠ్యం ఆధారంగానూ, మీరు చదివిన పాఠ్యభాగంలోని కథ ఆధారంగానూ కుంతి హర్షానికి కారణాన్ని గురించి చర్చించండి. [25]

**లేదా**

**(ఆ)** ప్రశ్న: మీరు చదివిన పాఠ్యభాగం ఆధారంగా నన్నయ కవితా గుణాలను వివరించండి. [25]

3 **జాషువా,** కాందిశీకుఁడు:

అనిన పకపక నవ్వి యప్పునుక పలుకు:
''కర్మమును గాను, చిలిపి రక్కసిని గాను
జగతి నినుఁ బోలి యొక నాఁడు జన్మమెత్తి
క్షోణి వాసిన బౌద్ధభిక్షువును నేను.

భయద మానవ భ్రష్ట కపాలములను
నా హయాముమున జూచియున్నాఁడ నేను;
నా కపాలాస్థి, అటువలె నీకు దోచు,
సృష్టి పరిణామమున కింత చింత యేల?''

**(అ)** ప్రశ్న: పునుక (పుర్రె) పలికిన ఈ మాటలు ఆధారంగా కథా సందర్భాన్ని వివరించండి. [25]

**లేదా**

**(ఆ)** ప్రశ్న: మీరు చదివిన కాందిశీకుడు పాఠ్యం ద్వారా కవి అందించిన సందేశాన్ని వివరించండి. [25]

www.PapaCambridge.com

## విభాగం 2

**4** **భమిడిపాటి రామగోపాలం,** ఇట్లు మీ విధేయుడు:

**(అ)** ప్రశ్న: ఈ కథకు 'ఇట్లు మీ విధేయుడు' అనే శీర్షిక ఔచిత్యాన్ని గురించి చర్చించండి. [25]

**లేదా**

**(ఆ)** ప్రశ్న: 'ఇట్లు మీ విధేయుడు' కథ ఇతివృత్తాన్ని తెలిపి ఈ కథ ద్వారా రచయిత సమాజానికి చెప్పదలచుకున్న అంశాన్ని వివరించండి. [25]

**5** **కొడవటిగంటి కుటుంబరావు,** చదువు:

**(అ)** ప్రశ్న: చదువు నవలలో చిత్రించబడిన సుందరం బాల్యాన్ని గురించి వివరించండి. [25]

**లేదా**

**(ఆ)** ప్రశ్న: చదువు నవలలో చిత్రించబడిన సాంఘిక వాతావరణాన్ని పరిచయం చేయండి. [25]

**6** **ఇందిరా పార్థసారథి,** కథ చెప్పిన నిజం:

**(అ)** ప్రశ్న: ఈ నాటకానికి 'కథ చెప్పిన నిజం' అనే శీర్షిక ఔచిత్యాన్ని గురించి చర్చించండి. [25]

**లేదా**

**(ఆ)** ప్రశ్న: *కథ చెప్పిన నిజం* నాటకంలో వాసంతి, చంద్రం పాత్రల ప్రాధాన్యాన్ని వివరించండి. [25]

Permission to reproduce items where third-party owned material protected by copyright is included has been sought and cleared where possible. Every reasonable effort has been made by the publisher (UCLES) to trace copyright holders, but if any items requiring clearance have unwittingly been included, the publisher will be pleased to make amends at the earliest possible opportunity.

University of Cambridge International Examinations is part of the Cambridge Assessment Group. Cambridge Assessment is the brand name of University of